RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

## హత్యలు చేయడానికి అధికారం వాడుకుంటున్నారు

**బాబాయిని చంపితే హంతకులను కొడుకే కాపాడుతున్నారు.-షర్మిల**

పులివెందుల ,పులివెందుల నియోజకవర్గం లో కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలా రెడ్డి ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ ప్రచారంలో డాక్టర్ సునీతచపాల్గోన్నారు.వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ ఒక వైపు వైఎస్సార్ బిడ్డ..ఆ వైపు వివేకా హత్య నిందితుడు. అవినాష్ రెడ్డి 10 ఏళ్లు ఎంపీ గా ఉన్నారు. 10 ఏళ్లు ఎంపి గా ఉండి కడప స్టీల్ గురించి పట్టింపు లేదు. కడప స్టీల్ వైఎస్సానర్ కల అని అన్నారు. ఎంపీ గా ఆన్న అవినాష్ రెడ్డి కడప స్టీల్ కోసం ఒక్క ఉద్యమం చేయలేదు. వైజాగ్ స్టీల్ ఎట్లా నో..రాయలసీమ కి కడప స్టీల్ అంతా ప్రాధాన్యత ఉంది. హత్యలు చేయడానికి అధికారం వాడుకుంటున్నారు. డిల్లీకి సిబిఐ కోసం పోతున్నాడు. కడప ప్రజల కోసం ఒక్క నాడు పోలేదు. అవినాష్ రెడ్డి నిందితుడు అని మేము చెప్పలేదు. సీబీఐ ఆరోపణల ప్రకారమే మేము మాట్లాడుతున్నాం. కాల్ రికార్డ్స్, గూగుల్ మ్యాప్స్.. మని లావాదేవీలు అన్ని ఆధారాలు ఉన్నాయి. వివేకా కి కొడుకులు లేరు. జగన్ ను కొడుకు లా చూశాడు. తండ్రి తర్వాత వివేకా తండ్రి అంతటి వాడు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక : 22 శుక్రవారం 10-05-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# సిఎం జగన్ విదేశీ పర్యటనపై విచారణ


**14కు వాయిదా వేసిన సిబిఐ కోర్టు**

హైదరాబాద్,మే9 : ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి లండన్ పర్యటనపై సీబీఐ షాక్ ఇచ్చింది. యూకే వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. ఈ నెల17 నుంచి జూన్ 1 వరకూ యూకే వెళ్ళేందుకు అనుమతి ఇవ్వాలని జగన్ తరుపు న్యాయవాది తెలిపారు. కుటుంబంతో జెరూసలేం, లండన్, స్విట్జర్లాండ్ వెళ్లాల్సి ఉందన్నారు. లండన్‌లో కుమార్తెలు ఉండడంతో వారితో ఉండేందుకు విదేశాలకు వెళుతున్నారని జగన్ తరుపు న్యాయవాది తెలిపారు. జగన్ విదేశీ పర్యటనపై సీబీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. అక్రమాస్థుల కేసులో విచారణ జరుగుతోందని.. అనుమతి ఇవ్వొద్దని కోర్టును సీబీఐ కోరింది. ఈ దశలో విదేశీ పర్యటనలకు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ తరుపు న్యాయవాది తన వాదనలు వినిపించారు. గతంలో కూడా విదేశీ పర్యటనకు సీబీఐ కోర్ట్ అనుమతించిందని తెలిపారు. ఇరు వాదనలు పూర్తయ్యాయి. ఈ కేసులో తీర్పును ఈ నెల 14 కు సీబీఐ కోర్ట్ వాయిదా వేసింది. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ 13వ తేదీన ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి విదేశీ పర్యటన ప్రణాళిక బయటకు వచ్చింది. అది కాస్తా ఏపీలో చర్చనీయాంశంగా మారింది. బెయిల్ షరతుల్లో సీబీఐ కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదన్న నిషేధం ఉంది. ఈ క్రమంలోనే కోర్టు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. నెల 17 నుంచి జూన్ 1 వరకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జగన్ ఈ నెల 6న నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఆ కోర్టు ప్రధాన న్యాయాధికారి టి.రఘురాం విచారణ చేపట్టారు. కుటుంబ పర్యటన నిమిత్తం ఇంగ్లండ్ , స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ తదితర దేశాలకు వెళ్లేందుకు అనుమతివ్వాలని జగన్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ క్రమంలోనే దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించాలని కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశిస్తూ విచారణను గురువారానికి వాయిదా వేశారు. నేడు సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు తీర్పును ఈ నెల 14కు వాయిదా వేసింది.



# నాలుగో విడత ఎన్నికలకు సమీపిస్తున్న గడువు

**13న దేశవ్యాప్తంగా నాలుగో విడత ఎన్నికలు**
**11న సాయంత్రం ముగియనున్న ప్రచారం**
**ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఇసి ఏర్పాట్లు**
**ఎపిలో సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక ఫోకస్**





న్యూఢిల్లీ,మే9: దేశవ్యాప్తంగా నాలుగో దశ సార్వత్రిక ఎన్నికలకు గడువు దగ్గర పడింది. మే13న నాలుగో విడత ఎన్నికలు జరుగగనున్నాయి. ఇందులో ఉబయ తెలుగు రాష్ట్రాలు కూడా ఉన్నాయి. ఎపిలో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇందుకోసం పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. శనివారం 11వ తేదీ సాయంత్రంతో ప్రచారం ముగియనుంది. ఈ క్రమంలో ఎన్నికలకు 48 గంటల ముందు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఏపీలో పలు జిల్లాల్లో సున్నితమైన ప్రాంతాలు ఉన్నాయని.. అలాంటి చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు ఎండదెబ్బ తగలకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఈసీ రాజీవకుమార్ సూచించారు. ఈనెల 13 న నాలుగవ దశలో ఎన్నికల జరిగే రాష్ట్రాల అధికారులతో కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజకుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 14 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ నెల 13న ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల ఏర్పాట్లపై కేంద్ర పరిశీలకులు, ప్రత్యేక పరిశీలకులు, ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులకు రాజీవ్ కుమార్ పలు సూచనలు చేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. నాల్గవ దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తదితర 14 రాష్ట్రాలతో పాటు పలు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈనెల 13 న ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. అయితే వీటన్నింటిలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలను ఎంతో సున్నితమైనవిగా ఎన్నికల సంఘం గుర్తించిందన్నారు. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణ విషయంలో ఎన్నికల యంత్రాంగం అంతా ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. మే 13న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ముందు 48 గంటలు ఎంతో కీలకమైనవన్నారు. 24 గంటలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని.. హింసకు ఏ మాత్రం అవకాశం లేకుండా శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారు. ప్రత్యేకించి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లను ప్రభావితంచేసే నగదు, ఇతర ఉచితాల పంపిణీపై గట్టి నిఘా ఉంచాలన్నారు. ప్రత్యేకించి సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు. నాలుగో దశ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అత్యంత సునిశితమైన రాష్ట్రంగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ప్రత్యేకించి కొన్ని జిల్లాలు సమస్యాత్మకంమైనవిగా గుర్తించడమైందని, ముఖ్యంగా ప్రత్యేక పరిశీలకులు ఆయా జిల్లాలో తరచుగా పర్యటిస్తూ ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. ఆయా జిల్లాలు, నియోజక వర్గాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తమకు నేరుగా తెలియపర్చాలని కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో తిరిగి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు, వడగాల్పులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఏమాత్రము ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లు అన్ని షామియానాలతో కవర్ అయ్యేలా చూడాలని, ఓటర్లు కూర్చునేందుకు క్యూలైన్లలో బెంచ్?లను ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్, ప్రథమ చికిత్స సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

# ఓటేస్తే..కాటేసే రకం జగన్

**రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్**
**కురుపాం సభలో చంద్రబాబు విమర్శలు**



పార్వతీపురం,మే 9 : ఈ ఎన్నికల్లో వైకాపా ఫ్యాన్ ముక్కలవడం ఖాయం అని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. తెదేపా, భాజపా, జనసేన కూటమి విజయం తథ్యమన్నారు. వైకాపావి నవరత్నాలు కాదు.. నవమోసాలని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలతో ముందుకొస్తు న్నామని చెప్పారు. రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయి. దళిత, గిరిజన ద్రోహి.. జలగ జగన్. ఓటేసిన వారిని కాటేసే రకం ఆయనది. ఏకలవ్య మోడల్ స్కూళ్లను నిర్వీర్యం చేశారు. లేటరైట్ ముసుగులో బాక్సైట్‌ను దోచుకున్నారు. విద్యుత్ ఛార్జీలతో పాటు అన్ని ధరలనూ పెంచేశారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపుల్లేవు. ఆ డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్‌కు పోతోంది. ఉద్యోగాల్లేక యువత రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. జగన్ మీ బిడ్డ కాదు.. రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ. జాబు రావాలంటే కూటమి అధికారంలోకి రావాలని చంద్రబాబు అన్నారు. వైసీపీ నేతలు విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డికి మంత్రి బొత్స సత్తిబాబు ఊడిగం చేస్తున్నారని చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఉత్తరాంధ్రాను బొత్స కుటుంబం దోచుకుందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవినీతిపరుడనే స్థాయా బొత్సది కాదని హితవు పలికారు. మీకు దమ్ముంటే ప్రధాన మంత్రిని మీ జగన్ రెడ్డి విమర్శించి చూడమను అని అన్నారు. బొత్స పనైపోయిందని చంద్రబాబు అనగానే జనం కేరింతలు కొట్టారు. జగన్ రెడ్డి తెచ్చినవి నవ రత్నాలు కాదు అవి నకిలీ రత్నాలని ఎద్దేవా చేశారు. చీపురుపల్లిలో జన సునామీ చూసి చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు.

# జగనన్న తోనే రాష్ట్రం సుభిక్షం.

**ఎమ్మెల్యే సోదరి గంగుల అవంతిక రెడ్డి..**

ఉయ్యాలవాడ, ఏప్రిల్:09, శ్రీ ప్రస్థానం న్యూస్:- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరొక సారి సిఎం.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజెంద్ర రెడ్డి, సోదరి గంగుల అవంతిక రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు..ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం లోని తుడుములదిన్నె గ్రామంలో బుదవారం గంగుల అవంతిక రెడ్డి, మండల ఎంపిపి.బుడ్డ బాగ్యమ్మ,ల అధ్వర్యంలో వైసిపి కార్య కర్తలతో కలిసి వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు నమ్మి టిడిపి కి ఓటు వేయవద్దని ఓటర్లకు సూచించారు..రాష్టం అభివృద్ధి తో పాటు అన్ని వర్గాల ప్రజలకు గడప వద్దకే సంక్షేమ పథకాలు కొనసాగాలన్న సి . ఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో నే సాద్యం అని అన్నారు..కావున ఆళ్లగడ్డ ప్రజలందరూ కూడా ఆలోచించి ఆళ్లగడ్డ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల విజేందర్ రెడ్డి,ని నంద్యాల వైసిపి ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి ,లను మరొకసారి ఆశీర్వదించే లా వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి బారీ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్ల ను కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు పేరెడ్డి సుబ్బారెడ్డి, సింగిరెడ్డి దస్తగిరి రెడ్డి, కొంకా మోహన్ రావు, అంబటి ఈశ్వరయ్య,అంబటి రమణయ్య,నెమలి శ్రీనివాసరెడ్డి,భోగేమ్ శ్రీనివాసులు,కొంకా సుధాకర్ రావు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



# చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వివిధ విభాగాల అధికారుల సమక్షంలో డ్రై రన్**







విశాఖపట్టణం, మే 09 ః సింహాచలం శ్రీ వరహ లక్ష్మీనరసింహ స్వామి వారి చందనోత్సవం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున గురువారం సాయంత్రం పరిశీలించారు. పోలీస్ కమిషనర్ డా. ఎ. రవి శంకర్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, సింహాచలం ఈవో శ్రీనివాస మూర్తి, ఇతర అధికారులతో కలిసి చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడ పరిస్థితులను గమనించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏర్పాట్లను సమీక్షించే నిమిత్తం డ్రై రన్ నిర్వహించిన అధికారులు అక్కడ పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు. చందనోత్సవం రోజున ఏయే శాఖల అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనే అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఏర్పరచుకున్నారు.ముందుగా కొండ దిగువున తొలి పావంచ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇక్కడ వేచి ఉండేందుకు అనువుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కడ నుంచి మినీ బస్సు ద్వారా కొండపైకి అధికారులతో పాటు చేరుకున్న కలెక్టర్ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను చూశారు. క్యూ లైన్లను, బారికేడ్లను, షామియానాలను, తాగునీరు, మజ్జిగ వితరణ కేంద్రాలను పరిశీలించారు. బస్ స్టాప్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై జీవీఎంసీ, పోలీసు, దేవస్థానం అధికారులకు దిశానిర్దేశం చేశారు. టిక్కెట్లను జాగ్రత్తగా స్కాన్ చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రూ.300, రూన.1000, రూ.1500 క్యూ లైన్లలో వచ్చే భక్తులకు సూచనలు చేయాలని, ఎవరు ఎలా వెళ్లాలి అనే అంశాలపై తగినన్ని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అనువంశిక ధర్మకర్త దర్శనాలు, తితిదే దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై దేవాదాయ శాఖ అధికారులకు సూచనలు చేశారు. ఎండ వేడిమి నుంచి భక్తులు ఇబ్బంది పడకుండా ఎక్కడికక్కడ షామియానాలు ఏర్పాటు చేయాలని, షామియానాలు లేని చోట కింద కాళ్లు కాలకుండా వైట్ పెయింట్ వేయాలని పేర్కొన్నారు.దర్శనాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా అనౌన్స్ చేయించాలని, విరివిగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్యూ లైన్లలో, హోల్టింగ్ ప్రాంతాల్లో తాగునీరు సమకూర్చాలని చెప్పారు. ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు పెట్టాలని ఆదేశించారు. బయెూ టాయిలెట్లను తగినన్న ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ప్రధాన ద్వారం గూండా ఆలయంలోకి చేరుకున్న ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. రూ.1000, రూ.1500 టిక్కెట్ల భక్తులు ఆలయంలోకి చేరుకునే మార్గాలను పరిశీలించారు. నిజరూప దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీసు సిబ్బంది చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.దేవాదాయం, పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 10-05-2024

## భగభగ మండుతున్న భూగోళం

భూగోళం భగభగ మండిపోతోంది. చరిత్రలోనే ఎన్నడూ లేని గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇది ఎక్కడో సహారా ఎడారిలోనో.. మరే ఉష్ణమండల ప్రాంతంలోనో కాదు.. యావత్ భూగోళమే అధిక ఉష్ణోగ్రతలతో సతమతమవుతోంది. తాజాగా కొద్ది రోజుల క్రితం ముగిసిన ఏప్రిల్ నెల చరిత్రలోనే అత్యంత గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైన నెలల్లో ఒకటిగా రికార్డుల్లోకెక్కింది. గత 11 నెలలుగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి నెల రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని, రానున్న రోజుల్లో ఇలాంటి విపత్తులు మరిన్ని ఎదుర్కోక తప్పదని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. యూరోపియన్ యూనియన్ వాతావరణ విభాగం "కోపర్నికస్ క్లైమెట్ ఛేంజ్ సర్వీస్ (అ3ూ)" ప్రకారం భూగోళంపై అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన నెలగా ఏప్రిల్ నిలిచింది. ఈ సంస్థ అంచనాల ప్రకారం 2023 కంటే 2024 మరింత వేడి సంవత్సరంగా నిలవనుంది. ప్రపంచవ్యాప్తంగా నమోదయ్యే ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులను గుర్తించేందుకు కొలమానంగా ప్రపంచీకరణకు ముందు, ప్రపంచీకరణ తర్వాత గణాంకాలను పరిశీలిస్తారు. ఆ ప్రకారం 1850-1900 మధ్యకాలంలో రికార్డయిన ఉష్ణోగ్రతలను బేస్‌లైన్‌గా తీసుకుని తదుపరి నమోదైన ఉష్ణోగ్రతలను పోల్చి చూస్తుంటారు. ఆ ప్రకారం గత ఏప్రిల్ నెలలో ప్రపంచవ్యాప్తంగా సగటున 1.58 డిగ్రీల సెల్సియస్ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 1991 ? 2020 మధ్యకాలంలో నమోదైన ఉష్ణోగ్రతలతో పోల్చి చూస్తే సగటు 0.67 డిగ్రీల సెల్సియస్ అధిక ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఈ లెక్కల ప్రకారం గత 174 ఏళ్లలో 2023 అత్యంత అధిక ఉష్ణోగ్రతలు నమోదైన సంవత్సరంగా రికార్డు సృష్టించింది. ఏడాది సగటు ఉష్ణోగ్రతలు బేస్‌లైన్ (1850-1900) సగటు ఉష్ణోగ్రత కంటే 1.45 డిగ్రీల సెల్సియస్ అధికం. ఈ ఏడాది (2024) గత ఏడాది కంటే అధిక వేడి సంవత్సరంగా నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. భూమ్మీద నానాటికీ పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలకు కారణం ఒక్క ముక్కలో చెప్పాలంటే మనిషే. మనిషులు తమ అవసరాలకు మించి ప్రకృతిని నాశనం చేస్తున్నారని పర్యావరణ ప్రేమికులు నిందిస్తుంటారు. పారిశ్రామికరణ కారణంగా వాతావరణంలో గ్రీన్‌హౌజ్ వాయువులైన కార్బన్ డై ఆక్సైడ్ (అూ2), మీథేన్‌ల సాంద్రత వేగంగా పెరగవడం వల్ల భూవాతావరణంలో ఉష్ణోగ్రతలు 185-1900 సగటుతో పోల్చితే ఇప్పటికే దాదాపు 1.15 డిగ్రీల సెల్సియస్ పెరిగాయి. 2023లో ఆ సగటు పెరుగుదల 1.45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ప్రపంచ సగటు ఉష్ణోగ్రత మొదటిసారిగా జనవరిలో మొత్తం సంవత్సరానికి 1.5 డిగ్రీల సెల్సియస్ థ్రెషోల్డ్‌ను దాటింది. ఈ గణాంకాలు వాతావరణ నిపుణులను భయపెడుతున్నాయి. భూమ్మీద శరవేగంగా అడవులు తరిగిపోతున్నాయి. వాతావరణ సమతౌల్యత దారుణంగా దెబ్బతింటోంది. అసలు వర్షం అన్నదే ఎరుగని ఎడారి ప్రాంతాల్లో భారీ వర్షాలే కాదు, అతలాకుతలం చేసే స్థాయిలో వరదలు సంభవిస్తున్నాయి. రుతుపవనాలపై ఆధారపడ్డ భారత్ వంటి దేశాల్లోనూ వాతావరణ మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇదివరకు వర్షాకాలంలో వారం రోజుల పాటు ఓ మోస్తరుగా కురిసే వర్షాలు ఒకట్రెండు గంటల్లో కురిసి మళ్లీ వర్షం జాడ లేకుండా పోతోంది. గణాంకాల ప్రకారం చూస్తే సగటు వర్షపాతానికి అటూఇటూగానే ఉంటున్నప్పటికీ.. వర్షాలు కురిసే తీరులో తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. బంగాళాఖాతం, అరేబియా సముద్రాల్లో ఏర్పడే తుఫాన్ల తీవ్రత కూడా పెరుగుతోంది. మొత్తంగా ప్రకృతిలో సహజసిద్ధంగా ఉండాల్సిన వాతావరణంలో పెనుమార్పులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో అధిక ఉష్ణోగ్రతల ధాటికి పాఠశాలలు మూసివేయాల్సి వచ్చింది. భారత్‌లోని దక్షిణాది రాష్ట్రాలతో పాటు వియత్నాం, ఫిలిప్పైన్స్ వంటి వరి ఎక్కువగా పండించే ప్రాంతాల్లో ఎండిపోయి బీటలువారిన పొలాల దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఈ ఎండవేడికి తాళలేక సతమతమవుతున్నారు. కొన్ని రాష్ట్రాల్లో నమోదవుతున్న అత్యల్ప పోలింగ్ శాతానికి కారణం ఈ ఉష్ణోగ్రతలేనని ఎన్నికల అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇండోనేషియా, మలేషియా, మయన్మార్‌తోపాటు భారత్‌లోనూ ఉష్ణోగ్రత రికార్డులు బద్దలయ్యాయి. వీటన్నింటికీ కారణం మనిషి తన అవసరాలకు మించి చేస్తున్న పారిశ్రామికరణ, వాహన ఉద్గారాల ద్వారా భూ ఉపరితలంలో పెరిగిపోతున్న గ్రీన్‌హౌజ్ వాయువులేనని నిపుణులు సూత్రీకరిస్తున్నారు. శిలాజ ఇంధనాలు (బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తులు) వినియోగం పెరగడం వల్ల వాతావరణంలో గ్రీన్‌హౌజ్ వాయువుల సాంద్రత నానాటికీ పెరుగుతోంది. పసిఫిక్ మహాసముద్రంలో ప్రకృతి సహజసిద్ధంగా ఏర్పడే ఎల్-నినో, లా-నినా వంటి పరిస్థితులు భారత్‌లో రుతుపవనాలను, వర్షపాతాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఎల్-నినో ఏర్పడినప్పుడు రుతుపవనాలు బలహీనంగా మారి సాధారణంగా కంటే తక్కువ వర్షపాతాన్ని కల్గిస్తాయి. లా-నినా వంటి పరిస్థితులు రుతుపవనాలకు మరింత బలాన్నిచ్చి అధిక వర్షాలు కురిపిస్తాయి. ఈ తరహా పరిస్థితి సగటున ప్రతి రెండేళ్ల నుంచి ఏడేళ్ల మధ్యకాలంలో ఏర్పడుతుంటాయి. అలాగే ఎల్-నినో లేదా లా-నినా ఏర్పడితే సాధారణంగా 9 నెలల నుంచి 12 నెలల వరకు కొనసాగుతుంది. ఇవి సముద్ర ఉష్ణోగ్రతలో చోటుచేసుకునే మార్పుల కారణంగా ఏర్పడుతుంటాయి. ఏప్రిల్ నెలలో ప్రపంచవ్యాప్తంగా సముద్ర ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. కోపర్నికస్ డేటా ప్రకారం సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 21.04 డిగ్రీలకు చేరుకున్నాయి. ఇది ఏప్రిల్ నెలలో గతంలో ఎప్పుడూ నమోదుకాని అత్యధిక ఉష్ణోగ్రత. కొంతలో ఊరట కల్గించే అంశం ఎల్-నినో పరిస్థితులు బలహీనపడుతోంది. ఎల్-నినో తర్వాతి ఏడాది సాధారణంగా వేడిగా ఉంటుంది. కొన్ని అంచనాల ప్రకారం 2024 అత్యంత వేడిగా ఉండే సంవత్సరంగా నమోదయ్యేందుకు 66% అవకాశం ఉంది. అలాగే రెండవ అత్యంత వేడి సంవత్సరంగా రికార్డయ్యేందుకు 99% అవకాశం ఉంది. బేస్‌లైన్ సగటు ఉష్ణోగ్రతల కంటే సగటున 1.5 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రత నమోదవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ సగటు ఉష్ణోగ్రతల పెరుగుదలను 1.5 డిగ్రీల కంటే తక్కువకు పరిమితం చేయాలని దేశాలు అంగీకరించాయి. ఇది ఒక నెల లేదా సంవత్సరం కాకుండా దశాబ్దాలుగా దీర్ఘకాలికంగా పెరిగిన వేడిని సూచిస్తున్నప్పటికీ, గత రెండేళ్లలో ఒక్కసారిగా పెరిగిన అధిక ఉష్ణోగ్రతలు మాత్రం ప్రమాద సూచికగా శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# కాపు ఓట్లు గుంపగుత్తేనా


కాకినాడ, మే 9 ఏపీలో కాపుల రాజకీయ ఐక్యతకు వైసీపీ కృషి చేసిందని కాపు ఉపకులాలు బలంగా భావిస్తున్నాయి. పవన్ కళ్యాణ్‌ను రాజకీయంగా ఎదుర్కొనే క్రమంలో చేసిన విమర్శలు కాపుల ఐక్యతకు పరోక్షంగా ఉపయోగపడిందని ఆ వర్గాలు భావిస్తున్నాయి. త్వరలో జరిగే ఎన్నికల్లో కాపు సామాజిక వర్గం ఓట్లు ఈసారి ఎక్కువ భాగం జనసేనకు అనుకూలంగా పడతాయని ఆ వర్గం నేతలు భావిస్తున్నారు. దీనికి ముఖ్యమైన కారణాలు రెండు మూడు ఉన్నాయి. పవన్ కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా వైఎస్సార్సీపీ టార్గెట్ చేయడం కాపులను ఆ పార్టీకి దూరం చేసింది. కాపులు జనసేన, తెలుగుదేశం వైపు ఉన్నా వైఎస్సార్సీపీని కూడా గత ఎన్నికల్లో చాలా మంది కాపులు వదల్లేదు. ఆ పార్టీలోని ముఖ్య నాయకుల్లో జక్కంపూడి రాజా, ఆళ్ల నాని, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్, అంబటి రాంబాబు, వంగా గీత, పెండెం దొరబాబు, కురసాల కన్నబాబు.. వీళ్లంతా కాపు సామాజిక వర్గాని?క చెందిన నాయకులే. అయితే పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేయడానికి అదే కులం నాయకుల్ని వైసీపీ ప్రయోగించడం వికటించిందని కాపు వర్గం భావిస్తోంది. వీరిలో గుడివాడ అమర్నాథ్, అంబటి రాంబాబు, పేర్ని నాని ? ఈ ముగ్గుర్నీ ఇప్పుడు కాపు కులం అంతా వ్యతిరేకించే పరిస్థితి కల్పించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కాపులు ఏ పార్టీకి ఓటేసినా, పార్టీలకు అతీతంగా పవన్ కళ్యాణ్ మీద ఆ సామాజిక వర్గంలో ఆదరణ భావం ఉంటుంది. పవన్ కళ్యాణ్ సమర్థత మీద, పవన్ కళ్యాణ్ కార్యదక్షత మీద, పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో గెలుస్తాడా లేదా అన్న అంశం మీద వారికి భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. పవన్ కళ్యాణ్ సరైన వ్యూహంతో వెళ్లనప్పుడు, రాజకీయంగా పొరబాట్లు చేసినపుడు తీవ్రంగా విమర్శించినా కాపులందరికీ పవన్ కళ్యాణ్ మీద సాఫ్ట్ కార్నర్ ఉంటుందని చెబుతారు. సొంత కులం వాడు కావడంతో పాటు వ్యక్తిగతంగా మంచివాడు, అవినీతి ముద్ర లేకపోవడం, తాను సంపాదించింది కూడా నలుగురికీ పెడతాడు అనే అభిప్రాయం పవన్ కళ్యాణ్ మీద కాపుల్లో బలంగా ఉంది. ఈ తరహా అభిప్రాయం కాపులతో పాటు ఇతర కులాల్లో పవన్ కి ఓటు వేయని వారు కూడా అతని నిజాయితీని సందేహించరు. అతని అభిమానుల సంఖ్య తగ్గక పోవడానికి అది కూడా ఒక కారణం. రాజకీయంగా పవన్ కళ్యాణ్ గొప్ప నాయకుడిగా కనిపించకపోయినా ఒక వ్యక్తిగా పవన్ మీద కాస్త ఆదరణ భావం కాపుల్లో కచ్చితంగా ఉంది. గత ఐదేళ్లలో పవన్ కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా భయంకరంగా తిట్టించడంలో వైయస్సార్సీపీ ముందుంది. గతంలో టీడీపీ నాయకులు పొత్తు వీడిపోయినప్పుడు పవన్ కళ్యాణ్‌ని తిట్టినా వైఎస్సార్సీపీ వ్యక్తిగతం టార్గెట్ చేసింది. ముగ్గురు రాష్ట్ర మంత్రులు పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్, అంబటి రాంబాబులకు వేరే పనేమీ లేనట్టుగా పవన్ కళ్యాణ్ ని తిట్టడమే పూర్తి స్థాయి పనిగా పెట్టుకోవడం అనేది కాపుల్లో పవన్ మీద సాఫ్ట్ కార్నర్ పెంచింది. ఒక దశలో పేర్ని నాని తాను జగన్ కు పాలేరును అని చెప్పుకోవడం కూడా కాపులకు రుచించలేదు. దీంతో వైఎస్సార్సీపీలో ఉన్న కాపులను పాలేరు కాపులంటూ విమర్శించడం మొదలుపెట్టారు. హార్డ్ కోర్ కాపు కుల అభిమానం ఉన్నవారు. పవన్ మీద పెద్దగా ప్రేమ లేకుండా న్యూట్రల్ భావంతో ఉన్న సాధారణ కాపుల్లో కూడా మంత్రుల తిట్లతో పవన్ పట్ల సానుభూతి పెరిగేలా చేశాయివల్లభనేని వంశీ, కొడాలి నాని వంటి వారు చంద్రబాబును వ్యక్తిగతంగా తిట్టడం కమ్మవారికి ఎలా కోపాన్ని తెప్పించిందో, దాదాపు అదే స్థితి కాపుల్లో రావడానికి వైయస్సార్సీపీ వ్యూహం కారణం అయింది. ఇది అక్కడితో ఆగలేదు. ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన మరో ఇద్దరు కాపు నాయకులు చేగొండి హరిరామ జోగయ్య, ముద్రగడ పద్మనాభం ? ఎన్నికల ముందు లేఖలతో అంత హడావుడి చేసి చివరగా వైయస్సార్సీపీ వైపు చేరడం కూడా పవన్ మీద కుట్రలు జరుగుతున్నాయనే భావన పెంచింది. ఈ మొత్తం వ్యవహారం కాపులే లక్ష్యంగా జగన్ చేసిన వ్యూహంగా గుర్తించారు. దీంతో వారిలో ఏకీకరణకు ఈ అంశాలు కూడా కారణం అయ్యాయి. తుని రైలు ఘటన దగ్గర నుంచీ ముద్రగడకీ వైయస్సార్సీపీకి మధ్య ఉన్న బంధంపై పలువురు ముఖ్య కాపు నేతలకు అనుమానాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇది బయట పడి పోయింది. ఈ మొత్తం వ్యవహారం అంతా తెలిసిన కొందరు తెలివైన వైఎస్సార్సీపీ కాపు నాయకులు మాత్రం ఈ విషయంలో ఎక్కడా పార్టీ లైన్లోకి వెళ్లకుండా అటు పార్టీనీ, ఇటు తమ కులం వారినీ నొప్పించక తానొవ్వక రీతిలో తప్పించుకున్నారు.

# ఉద్యోగుల ఎఫెక్ట్...ఎవరిపైనా.?

విజయవాడ, మే 9 ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్ల నాడి రాజకీయ పార్టీల కు అందడం లేదు. వేతన జీవులు, మధ్య తరగతి ఉద్యోగస్తుల అండదండలు ఏ పార్టీకి దక్కుతాయో తెలియని పరిస్థితి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు గణనీయంగా ఉంటారు. ఈ నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీని మిడిల్ క్లాస్ ఓటర్లు, ఉద్యోగ వర్గాలు గెలిపిస్తాయనేది ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 14.76లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఉన్నారు. వీరిలో 4,20,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో మరో లక్షా 28వేల మంది ఉద్యోగులు ఉన్నారు. ప్రభుత్వంలో విలీనమైన ఏపీఎస్ ఆర్టీసీలో 53వేల మంది ఉద్యోగులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నేరుగా జీతాలు అందుకున్న వారు దాదాపు ఆరులక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. ఏపీలో సర్వీస్ పెన్షనర్లు 3.58లక్షల మంది ఉన్నారు. సర్వీస్ పెన్షన్లపై ఆధారపడి ఫ్యామిలీ పెన్షన్ అందుకునే వారు మరో లక్ష మంది ఉన్నారు. ఇలా ప్రభుత్వ పెన్షనర్లు 4.58లక్షల మంది ఉన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అన్ని శాఖల్లో, జిల్లాల్లో కలిపి లక్షా 20వేల మంది వరకు ఉన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు 80వేల మంది, అంగన్ వాడీ వర్కర్లు, సహాయకులు మరో లక్షమంది ఉన్నారు. హోమ్ గార్డులు 15వేల మంది ఉన్నారు. మొత్తం అన్ని శాఖల్లో కలిపి 14,76వేల మంది ప్రభుత్వం నుంచి జీతాలు, పెన్షన్లు అందుకుంటున్నారుఏపీలో దాదాపు ఏడాది కాలంగా ఉద్యోగ సంఘాలన్నీ సైలెంట్ అయిపోయాయి. రోడ్ల మీదకు ఎక్కి పోరాటాలు చేయడం లేదు. సీపీఎస్ ధర్నాలు, పిఆర్సీ ఆందోళనలు చాలా నెలల క్రితమే ఆగిపోయాయి. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చదనే క్లారిటీ వచ్చిన తర్వాత ఉద్యోగ సంఘాలన్నీ సైలెంట్ అయిపోయాయి. గత కొన్నేళ్లుగా ఉద్యోగుల పెన్షన్లు, జీతాలు ప్రతి నెల మొదటి వారం తర్వాతే జమ అవుతున్నాయి. ఈ పరిస్థితిపై ఉద్యోగుల్లో పెద్ద ఎత్తున అసంతృప్తి గూడు కట్టుకున్నా సంక్షేమ పథకాల అమలు, నగదు బదిలీకే ప్రాధాన్యం ఇచ్చారు. ఐదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతల్లో నవరత్నాల అమలు, నగదు బదిలీ పథకాలకే తొలిప్రాధాన్యం దక్కింది. దీంతో ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల చెల్లింపు, డిఏ బకాయిలు, సరెండర్ లీవులు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు, రిటైర్మెంట్ ప్రయోజనాలు వంటి వాటికి పెద్దగా ప్రాధాన్యత దక్కలేదు. ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రయోజనాలను చెల్లించకలేక పదవీ విరమణ వయసును 62ఏళ్లకు పెంచారు. వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నా పదవీ విరమణ వయసు వచ్చిన తర్వాతే బెనిఫిట్స్ చెల్లిస్తామని మెలిక పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈహెచ్ఎస్ ద్వారా వైద్యం విషయంలో కూడా పలు సమస్యలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు మరో మూడు లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఓటర్లుగా ఉన్నారు. బ్యాంకులు, రైల్వేలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పెట్రోలియం సంస్థలు, నేవీ, ఆర్మీ ఉద్యోగులు కూ?డా గణనీయంగానే ఉన్నారు. సగటున ఒక్కో ఇంటికి నలుగురు ఓటర్లను లెక్కేసుకున్నా దాదాపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాల్లో కనీసం 60-70లక్షల ఓట్లు ఉంటాయి. త్వరలో జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఈ ఓట్లన్ని ఎటువైపు మొగ్గు చూపిస్తాయనేది కీలకంగా మారింది. సంక్షేమ పథకాలు అందుకునే ఓటర్లపై వైసీపీ భారీ ఆశలు పెట్టుకుంది. అదే సమయంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేసుకునే వారికి నవరత్నాల్లో భాగంగా పెన్షన్లు, సంక్షేమ పథకాలను రద్దు చేశారు. 6 పాయింట్ల తనిఖీ పేరుతో లక్షల్లో లబ్దిదారులను తొలగించారు. అదే సమయంలో వారికి ఈహెచ్ఎస్ వంటి పథకాలను అమలు చేయడం లేదు. ఉద్యోగుల సమస్యలు, వేతనాల చెల్లింపుతో పాటు అరకొర జీతాలతో ఉద్యోగాలు చే??సే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పథకాల వర్తింపు అంశం కూడా ఎన్నికల్లో ప్రభావం చూపుతుంది. గత ఎన్నికల్లో గెలుపోటముల మధ్య రెండు ప్రధాన పార్టీలు రెండింటికి మధ్య తేడా కొన్ని లక్షలు మాత్రమే ఉండటంతో ఈ సారి ఉద్యోగుల ప్రభావం భారీగా ఉంటుందని అంచనా ఉంది.

# చివరి 48 గంటలు... బీ అలెర్ట్...

విజయవాడ, మే 9 నాలుగో దశ సార్వత్రిక ఎన్నికలకు గడుగు దగ్గర పడింది. ఎన్నికలకు 48 గంటల ముందు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఏపీలో పలు జిల్లాల్లో సున్నితమైన ప్రాంతాలు ఉన్నాయని.. అలాంటి చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు ఎండదెబ్బ తగలకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఈసీ రాజీవకుమార్ సూచించారు. ఈనెల 13 న నాలుగవ దశలో ఎన్నికల జరిగే రాష్ట్రాల అధికారులతో కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజకుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 14 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ నెల 13న ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల ఏర్పాట్లపై కేంద్ర పరిశీలకులు, ప్రత్యేక పరిశీలకులు, ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులకు రాజీవ్ కుమార్ పలు సూచనలు చేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. నాల్గవ దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తదితర 14 రాష్ట్రాలతో పాటు పలు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈనెల 13 న ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. అయితే వీటన్నింటిలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలను ఎంతో సున్నితమైనవిగా ఎన్నికల సంఘం గుర్తించిందన్నారు. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణ విషయంలో ఎన్నికల యంత్రాంగం అంతా ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. మే 13న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ముందు 48 గంటలు ఎంతో కీలకమైనవన్నారు. 24 గంటలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని.. హింసకు ఏ మాత్రం అవకాశం లేకుండా శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారు. ప్రత్యేకించి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లను ప్రభావితంచేసే నగదు, ఇతర ఉచితాల పంపిణీపై గట్టి నిఘా ఉంచాలన్నారు. ప్రత్యేకించి సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు. నాలుగో దశ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అత్యంత సునిశితమైన రాష్ట్రంగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్?లో కొన్ని జిల్లాలు సమస్యాత్మకంమైనవిగా గుర్తించడమైందని, ముఖ్యంగా ప్రత్యేక పరిశీలకులు ఆయా జిల్లాలో తరచుగా పర్యటిస్తూ ఎటు వంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. ఆయా జిల్లాలు, నియోజక వర్గాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తమకు నేరుగా తెలియపర్చాలని కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్లో పలు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో తిరిగి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు, వడగాల్పులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఏమాత్రము ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లు అన్ని షామియానాలతో కవర్ అయ్యేలా చూడాలని, ఓటర్లు కూర్చునేందుకు క్యూలైన్లలో బెంచ్?లను ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్, ప్రథమ చికిత్స సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఓటు వేయడం సామాజిక బాధ్యత అనే విషయాన్ని ఎస్.ఎం.ఎస్., షోషల్ మీడియా ద్వారా ఓటర్లను చైతన్య పరుస్తూ ఓటింగ్ శాతాన్ని పెద్ద ఎత్తున పెంచాలని ఆదేశించారు.



# ఏపీలో పవర్ ప్లే...

విజయవాడ, మే 9, అవును.. మొన్న అమిత్ షా ఒకసారి వచ్చి వెళ్లిన వెంటనే ఏపీ డీజీపీ బదిలీ అయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల వ్యవధిలో రెండు సార్లు ఆంధ్రప్రదేశ్ లో పర్యటించారు. వాయిస్ పెంచారు. జగన్ అవినీతిపై గళమెత్తారు. ఎన్నికలకు ఇంకా ఆరు రోజులు సమయం ఉన్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఇటు టీడీపీ అధినేత చంద్రబాబు, అటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు అందరూ కమ్మేశారు. జగన్ ఒక్కడే అయ్యాడు. టీ 20లో పవర్ ప్లే లో పరుగులు రాకుండా చేసినట్లే.. బలమైన నేతలందరూ ఒక్కటై జగన్ టీంను కట్టడి చేస్తున్నారనే అనుకోవాలి. ఎందుకంటే ఏపీ ఎన్నికలు టీ 20 క్రికెట్ మ్యాచ్ ను తలపిస్తుందనే చెప్పాలి. అందరూ కలసి వస్తున్నారని గత కొంత కాలంగా జగన్ చెబుతూ వస్తున్నారు. అయితే మొన్న ఐదో తేదీ వరకూ పెద్దగా జగన్ కు ఇబ్బంది జరగలేదు. ఎందుకంటే తొలుత కూటమి సభకు ప్రధాని మోదీ హాజరయినప్పుడు జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేయలేదు. జగన్ పేరు కానీ, కనీసం వైసీపీ పేరు కూడా ఆయన ప్రస్తావించకపోవడంతో పాటు డీజీపీ, చీఫ్ సెక్రటరీలను కొనసాగిస్తుండటంతో కొంత అనుమానాలు తలెత్తాయి. జగన్ తో లోపాయి కారీ ఒప్పందాన్ని బీజేపీ కుదుర్చుకుందన్న కామెంట్లు కూడా వినిపించాయి. కానీ ఈ నెల 5వ తేదీ నుంచి అమిత్ షా రాకతో మాత్రం మొత్తం సీన్ మారిపోయింది. ఆ తర్వాత ఆరో తేదీ ప్రధాని మోదీ పర్యటించారు. ఈరోజు ప్రధాని పర్యటనలో కూడా నేరుగా జగన్ పై విమర్శలు చేశారు. అంటే జగన్ ఒక్కడే ఇటు వైపు.. మిగిలిన హేమాహేమీలందరూ మరొక వైపు. ఎన్నికల ముందు పది రోజుల వరకూ జగన్ పట్ల కొంత సానుకూలతతో వ్యవహరించినట్లే కమలం పార్టీ కనిపించింది. కానీ తర్వాత మాత్రం సీన్ మారింది. ఎంతగా అంటే జగన్ టీం ఒక్క పరుగు చేయకుండా, బంతి బౌండరీ లైన్ దాటనివ్వకుండా చుట్టూ ఫీల్డర్లను మొహరించినట్లే కనపడుతుంది. ఒక్క పరుగుల చేసినా అది జగన్ విజయానికి కారణమవుతుందేమోనన్న భయంతో పరుగులే లేకుండా చేయాలన్న కసితో మాత్రం విపక్షాలన్నీ ఒక్కటిగా మారాయి. కేవలం కూటమి మాత్రమే కాదు.. జగన్ టీం ను నిలువరించడానికి వైఎస్ షర్మిలతో పాటు వైఎస్ సునీత రూపంలో కూడా ఇంపాక్ట్ ప్లేయర్స్ ఉనట్లే కనపడుతంది. దీంతో రాష్ట్రంలో అనేక చోట్ల ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి. వారిద్దరూ వచ్చిన తర్వాతే... అమిత్ షా, మోదీ వచ్చి రాష్ట్రానికి వచ్చి వెళ్లిన తర్వాత అనేక నియోజకవర్గాల్లో టీడీపీ, వైసీపీ క్యాడర్ కూడా బాహాబాహీలకు దిగుతుంది. టీడీపీ క్యాడర్ లో తెలియని ధైర్యం వచ్చిందనే చెప్పాలి. మొన్నటి వరకూ కేసులకు భయపడి బయటకు రాని వాళ్లు నేడు అమితుమీ తేల్చుకునేందుకు సిద్ధమయినట్లే కనిపిస్తుంది. చివరకు పోస్టల్ బ్యాలట్ పోలింగ్ కేంద్రాల వద్ద కూడా యుద్ధ వాతావరణమే నెలకొంది. ఒకరినొకరు ఢీ అంటే ఢీ అని తలపడుతున్నారు. బీజేపీ అగ్ర నేతల పర్యటన తర్వాతనే ఆంధ్రప్రదేశ్ లో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయని చెప్పవచ్చు. ఎందుకంటే తమ వెనక కేంద్ర ప్రభుత్వం ఉందన్న ధీమా వారిలో ధైర్యాన్ని తెచ్చి ఉండవచ్చు. అదే ఇప్పుడు ఏపీలో శాంతిభద్రతలకు సమస్యగా మారిందని చెప్పాలి. ఈరోజే ఇలా ఉంటే మరి పోలింగ్ రోజున ఏ తీరును ఉంటుందన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతుంది.

# ఈజీ మనీ కోసం 5 హత్యలు

కాకినాడ, మే 9 అనకాపల్లి జిల్లా వి.మాడుగుల మండలం జంపెన గ్రామానికి చెందిన పి.ఉపేంద్ర.. జల్సాల కోసం ఈజీ మనీకి అలవాటు పడ్డాడు. అందులో భాగంగా నేరాలను ప్రారంభించాడు. చోరీలు, మోసాలు అయితే ఏమో? డబ్బుల కోసం ఏకంగా హత్యలకు పాల్పడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు ఇప్పటివరకు అతని ఖాతాలో ఐదు హత్యలు చేరాయి. అచ్చుతాపురంలోని ఫార్మా కంపెనీలో పనిచేస్తున్నాడు ఉపేంద్ర. తన టార్గెట్ కోసం వెతకడం ప్రారంభించాడు. ఈ క్రమంలో అదే కంపెనీలో పనిచేస్తున్న మాకవరపాలెం మండలం జడ్. గంగవరంనకు చెందిన రుత్తల శివ శంకర్‌తో ఉపేంద్రకు పరిచయం ఏర్పడింది. అతన్ని మాయమాటలతో నమ్మించి ట్రాప్ చేశాడు. మాయమాటలు చెప్పి చాటుమాటు దందాకు తెరలేపాడు. రెండు లక్షల రూపాయలు తీసుకొస్తే.. లిక్విడ్ గంజాయి కొనుగోలు చేద్దామని నమ్మించాడు. దానిని అమ్మితే 4 నుంచి 5 రెట్లు లాభం సంపాదించవచ్చని నమ్మబలికాడు. దీంతో శివ శంకర్ ఎఫ్రిల్ నెల 29వ తేదీన రెండు లక్షలు పట్టుకుని ఊరి శివారుకు వచ్చాడు. అదను చూసిన ఉపేంద్ర.. శివ శంకర్ తలపై కర్రతో మోదీ హతమార్చి పారిపోయాడని పోలీసులు తెలిపారు. శివ శంకర హత్య కేసులో పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. నిందితుడు కోసం వేట మొదలుపెట్టారు. ఈ క్రమంలో జనవరి 31వ తేదీన లచ్చన్నపాలేనికి చెందిన వాలంటీర్ నడింపల్లి హరనాథ్ హత్య కేసు మిస్టరీ వీడింది. హరినాథ్‌ను కూడా ఉపేంద్ర ట్రాప్ చేసి హత్య చేసినట్టు గుర్తించారు పోలీసులు. తన ప్లాన్ లో భాగంగానే ఉపేంద్ర.. హరినాధను నమ్మించాడు. అప్పటికే తన వద్ద ఉన్న పింఛన్ల సొమ్ముతో ఊరి బయటకు రప్పించి ఉపేంద్ర హత్య చేసినట్టు సిఐ హరి చెప్పారు. అయితే.. హత్య చేశాక ఆధారాలు దొరక్కుండా ఉపేంద్ర జాగ్రత్త పడుతున్నాడు. తనపై పోలీసులకు అనుమానం రాకుండా ఆధారాలు తారుమారు చేస్తున్నాడు. వాలంటీర్‌ను హత్య చేసిన ప్రాంతంలో గాజులు, కండోమ్ ప్యాకెట్లు వేసి, పోలీసులనూ డైవర్ట్ చేసే ప్రయత్నం చేశాడని పోలీసులు అంటున్నారు. కేవలం ఈ రెండు హత్యలే కాదు.. ఇదే తరహాలో 2022 అక్టోబర్ 12న మునగపాకకు చెందిన మహాలక్ష్మి నాయుడు అనే యువకుడిని మరో హత్య చేసి లక్ష రూపాయలకు పైగా నగదు తీసుకుని పరారయ్యాడు. ఒక హత్య కోసం కూపీ లాగితే మూడు హత్యలు బయటపడ్డాయి. అయితే ఉపేంద్ర అంతకుముందు కూడా వి. మడుగులలో రెండు హత్యలు చేసి జైలుకెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చాడని, మళ్లీ మూడు హత్యలు చేయడం ప్రారంభించాడని సిఐ హరి వెల్లడించారు. ఎట్టకేలకు సీరియల్ కిల్లర్ ఉపేంద్ర అరెస్ట్ అవ్వడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు పోలీసులు. నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# గుంటూరులో ఫ్యాక్షన్ దారుణాలు

గుంటూరు, మే 9,ఉమ్మడి గుంటూరు జిల్లా పల్నాడు పేరు చెప్పనక్కర్లేదు. పౌరుషానికి కేరాఫ్‌గా చెబుతారు. మాచర్ల పేరు చెబితే చాలా ఫ్యాక్షన్ దారుణాలు గుర్తు కొస్తాయి. ఇదంతా ఒకప్పటి మాట? ఇప్పుడూ అక్కడక్కడ ఉన్నాయనుకోండి. కాకపోతే మునుపటి మాదిరిగా లేవన్నది స్థానికులు చెబుతున్నమాట. అక్కడి రాజకీయాల గురించి చెప్పనక్కర్లేదు. రావణ కాష్టంలా భగభగమంటాయి. అసలు విషయానికి కొద్దాం. బుధవారం రాత్రి మాచర్ల నియోజకవర్గంలోని శిరిగిరిపాడు గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భార్య రమా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. మరి ఏం జరిగిందో తెలీదుగానీ టీడీపీ కేడర్ రాళ్ల దాడిలో ఆమెకు గాయాలయ్యాయి.

# రెస్ట్ మోడ్ లోకి డీఎల్

కడప, మే 9,ఎన్నికల నామినేషన్ల ముందు వరకూ మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి యాక్టివ్ గా కనిపించారు. అధికార వైఎసీపీని ఓడించాల్సిందేనంటూ ఆయన మీడియా సమావేశాలు పెట్టి మరీ పిలుపు నిచ్చారు. జగన్ ను ఓడించి తీరుతానని శపథం చేశారు. అయితే ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మాత్రం ఆయన సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయారు. డీఎల్ ను ఇప్పుడు ఏ రాజకీయ పార్టీలూ పట్టించుకోలేదు. అసలు ఆయనసంటూ ఒకరున్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. డీఎల్ లో రాజకీయంగా ప్రభావం చూపేంత శక్తి తగ్గిందా? లేక ఆయనను పార్టీలోకి తెచ్చుకుని లేనిపోని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని భావిస్తున్నారా? అన్నది మాత్రం అర్థం కాకుండా ఉంది.డీఎల్ రవీంద్రారెడ్డి గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. అయితే ఆయనకు ఎలాంటి పదవి లభించలేదు. ప్రత్యక్ష ఎన్నికల్లో సీటు దక్కకపోయినా కనీసం ఎమ్మెల్సీ సీటు అయినా ఇస్తుందని భావించారు. కానీ వైసీ?పీ అధినాయకత్వం నాలుగేళ్లపాటు ఆయనను పట్టించుకోలేదు. దీంతో ఆయనకు చిర్రెత్తుకొచ్చింది. ఆయన వైసీపీకి వ్యతిరేకంగా మాట్లాడుతూ పార్టీ నుంచి బయటకు వచ్చారు. జగన్ పాలనపై నిప్పులు చెరిగారు. ఆయన టీడీపీలో చేరతారన్న ప్రచారం కూడా కొంతకాలం పాటు జరిగింది. ఆయన ఉండవల్లి వెళ్లి చంద్రబాబును కలిసి పార్టీలో చేరతారని కూడా అన్నారు. కానీ ఆయన వెళ్లలేదు. వీళ్లు పిలవలేదు. దీంతో ఆయనను ఎవరూ పట్టించుకోనట్లయింది. డీఎల్ రవీంద్రారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కీలకమైన నేత. మైదుకూరు నుంచి ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రిగా పనిచేశారు. 2009లో ఆయన చివరి సారి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితేరాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన రాజకీయంగా తెరమరుగయ్యారు. ఆయన ఇప్పుడు అవుట్ డేటెడ్ లీడర్ గానే పార్టీ అధినేతలు భావించటే డీఎల్ ను పార్టీలు లైట్ గా తీసుకున్నాయనే భావించాలి. సీనియర్ లీడర్లందరూ ఒక్కొక్కరూ రాజకీయంగా కనుమరుగయి పోతున్నారు. జనరేషన్లు మారిపోయిన సమయంలో సీనియర్లు కూడా తమంతట తాము రాజకీయాల నుంచి తప్పుకోవడమే బెటర్ అన్న కామెంట్స్ వినపడుతున్నాయి.టీడీపీకి మద్దతు ప్రకటించినా... ఇప్పుడు టీడీపీలో ఆయన పేరు ఎక్కడా వినిపించడం లేదు. దీంతో డీఎల్ రాజకీయం ఇక ముగిసినట్లేనని అనుకోవాల్సి ఉంటుంది. టీడీపీ కూడా పట్టించుకోకపోవడంతో డీఎల్ రాజకీయంగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే ఆయన ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించారు. మద్దతు ప్రకటించినా పెద్దగా యాక్టివ్ గా లేరు. ఏ పార్టీ డీఎల్ ను చేర్చుకోకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది. అందుకే డీఎల్ ఇప్పుడు మౌనంగా ఉంటున్నారు. భవిష్యత్ లో ఆయన రాజకీయాలకు మరింత దూరం అయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే డీఎల్ పేరును ఇక మైదుకూరు నుంచే కాకుండా ఏపీ రాజకీయాల నుంచి పార్టీ నేతలు డిలీట్ చేస్తున్నట్లే కనపడుతుంది.

# కలివిడిగా.. వైఎస్ బంధువులు

కడప, మే 9, కడప జిల్లాలో వైఎస్ షర్మిలకు విచిత్రమైన పరిస్థితులు ఎదురవుతున్నాయి. వైఎస్ కుటుంబీకులు మాత్రమే కాదు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో సన్నిహిత సంబంధాలనున్న వారు ఎవరూ ఆమెకు సహకరించడం లేదని తెలుస్తోంది. షర్మిల కడప పార్లమెంటు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీకి దిగుతున్నారు. అయితే ఆమె ఇటీవల కడపలో పర్యటించినప్పుడు కూడా వైఎస్ సన్నిహితులు, బంధువులు కూడా ఆమె దగ్గరకు కూడా రాలేదని చెబుతున్నారు. అందుకు ప్రధాన కారణం వైఎస్ షర్మిల జగన్ ను వ్యతిరేకించడమేనని అంటున్నారు. పైగా కడప పార్లమెంటు నుంచి పోటీ చేయడం కూడా ఆమె పెద్ద సాహసం చేశారనే చెప్పాలి. కడపలో ఉన్న వైఎస్ కుటుంబానికి దగ్గరగా ఉన్న వారు కూడా ఆమె దగ్గరకు రావడానికి కూడా ఇష్టపడటం లేదని తెలిసింది. . అది చూసిన వైఎస్ షర్మిల ఒకింత షాక్ కు గురయినట్లు తెలిసింది. గతంలో తాను కడప వచ్చినప్పుడు తన వెంట వచ్చి తనతో పాటు ఉండే కొందరు కుటుంబ సభ్యులు కూడా ఈసారి మాత్రం పూర్తిగా పక్కన పెట్టేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును సీ?బీఐ ఛార్జిషీటులో నమోదు చేసిన కాంగ్రెస్ లో చేరడం వైఎస్ షర్మిల చేసిన తప్పిదమని వారు నేరుగానే చెబుతున్నారు. కుటుంబ సభ్యులు, బంధువుల్లో ఎక్కువ మంది ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ పై నేరుగా విమర్శలు చేయడాన్ని కూడా వారు అంగీకరించడం లేదు. జగన్ వైఎస్ కుటుంబీకులతో పాటు ఆయనకు సన్నిహితంగా ఉన్న వారిని ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆప్యాయంగా పలకరిస్తూ ఉండటం ఇందుకు మరొక కారణంగా చెబుతున్నారు.వైఎస్ షర్మిలకు దూరంగా ఉండటానికి మరో ప్రధాన కారణం.. జగన్ ఇక్కడ లేకున్నా ఆయన తన తరుపున నియమించిన వారు తమ బాగోగులు చూసుకుంటారంటున్నారు. కానీ షర్మిల గెలిచినా, ఓడినా కూడా తమకు అందుబాటులో ఉండరని, ఆమె హైదరాబాద్ కు వెళతారని, ఇక్కడ తమకు అండగా ఉండే వారెవరని వారు నేరుగానే ప్రశ్నిస్తున్నారని తెలిసింది. అందుకే షర్మిల వచ్చిన వైఎస్ కుమార్తెగా ఆమెను దగ్గరకు తీయాల్సిన సమయంలో ముఖం చాటేస్తున్నారని కొందరు చెబుతున్నారు. షర్మిలతో తాము మాట్లాడినట్లు జగన్ కు తెలిస్తే తాము ఎక్కడ దూరమవుతామోనన్న ఆందోళన వారిలో స్పష్టంగా కనిపిస్తుందని షర్మిల వెంట తిరిగే వారే అభిప్రాయపడుతున్నారు. వైఎస్ షర్మిల నామినేషన్ వేసిన సందర్భంలో కూడా వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత మినహాయించి దగ్గర బంధువులు ఎవరూ ఆమె వెంట లేకోవడాన్ని కొందరు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. కొందరిని నామినేషన్ పత్రాలపై ప్రతిపాదన సంతకాలు చేయాలన్నా దగ్గర బంధువులు కూడా ససేమిరా అన్నారంటే ఎంత దూరం పెడుతున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చంటున్నారు. దీంతో పాటు తాజాగా తనకు ప్రధాన ఏజెంట్ గా ఉండాలని కడపలోని తమ కుటుంబంలోని ఒక ముఖ్య వ్యక్తిని వైఎస్ షర్మిల సంప్రదించినా సున్నితంగా తిరస్కరించారని తెలిసింది. కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాత్రమే వైఎస్ షర్మిల వెంట ఉంటున్నారు. దీంతోనే కడపలో వైఎస్ షర్మిల ఎంత దూరమయ్యారో ఇంతకంటే వేరే చెప్పాల్సిన పనిలేదు. అందుకే విజయమ్మ కూడా ఇక్కడ ఉండలేక అమెరికా వెళ్లారంటున్నారు.



# పొన్నూరు పాత ట్రెండ్ ఫాలో అవుతుందా

గుంటూరు, మే 9 ఆ నియోజకవర్గంలో ఆయన ఆరు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి అయిదు సార్లు వరుస విజయాలు సాధించారు. అక్కడ ఆ పార్టీకి కర్త, కర్మ, క్రియ అన్నీ ఆయనే.. మూడు దశాబ్దాలుగా అక్కడ సొంత పార్టీలో ఎలాంటి వ్యతిరేకతా లేకుండాఆయన మాటే చెల్లుబాటవుతూ వస్తుంది. చిత్రమేంటంటే ఆయనపై పోటీ చేసే అభ్యర్థులు మాత్రం ప్రతిఎన్నికలకీ మారిపోతుంటారు. ఇన్నేళ్లలో ఆయన్ని ఒక్కసారి ఓడించగలిగిన సిట్టింగ్ ఎమ్మెల్యేని కూడా మార్చేసింది ప్రత్యర్థి పార్టీ.. ఇంతకీ ఎవరా లీడర్?పొన్నూరు నియోజకవర్గం.. గుంటూరు జిల్లాలో పొన్నూరు నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. బాపట్ల, తెనాలి, గుంటూరు నియోజకవర్గాల మధ్యలో ఉడే పొన్నూరు నియోజకవర్గంలో రాజకీయ చైతన్యం ఎక్కువ.. ఈ నియోజకవర్గంలో 1994 నుంచి టీడీపీ అభ్యర్థిగా సంగం డెయిరీ చైర్మన్ ధూళ్లిపాళ్ల నరేంద్రే పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ఏడో సారి పోటీలో ఉన్న నరేంద్ర గత ఎన్నికల్లో ఒక్కసారే పరాజయం పాలయ్యారు. 1994 నుంచి వరుసగా అయిదు సార్లు గెలుస్తూ వచ్చిన ఆయన డబుల్ హ్యాట్రిక్ విజయానికి 2019లో బ్రేక్ పడింది.నాలుగు సార్లు కాంగ్రెస్‌పై, ఒకసారి వైసీపీపై విజయం సాధించిన ధూళ్లిపాళ్ల నరేంద్రపై ప్రతిసారి ప్రత్యర్థి మారుతూనే ఉన్నారు. ప్రత్యర్థి పార్టీలు నరేంద్ర స్థాయి బలమైన నేత దొరక్క ప్రతి ఎన్నికల్లో కొత్త ముఖంతో ప్రయోగం చేస్తున్నాయి. పొన్నూరులో అంత బలమైన పునాదులు ఏర్పరుచుకుంది ధూళ్లిపాళ్ల కుటుంబం. టీడీపీ ఆవిర్భావంతో ఆ పార్టీలోకి వచ్చిన నరేంద్ర తండ్రి ధూళ్లిపాళ్ల వీరయ్యచౌదరి 1983, 85 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించారు. 1989లో పరాజయం పాలైన ఆయన తర్వాత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు.1994 ఎన్నికల నాటికి నరేంద్ర తండ్రి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన టి. వెంకటరామయ్యపై దాదాపు 20 వేల మెజార్టీతో గెలుపొందారు. 1999 నాటికి ప్రత్యర్థి మారిపోయారు .. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన చిట్టినేని ప్రతాప్‌బాబుని ధూళిపాళ్ల 15 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించారు. 2004లో కాంగ్రెస్ నుంచి మన్నవ రాజకిషోర్, 2009లో మారుపూడి లీలాధరరావు, 2014లో వైసీపీ నుంచి పోటీ చేసిన రావి వెంకట రమణలు నరేంద్ర చేతిలో పరాజయం మూటగట్టుకున్నారు.గత ఎన్నికల్లో మొట్టమొదటి సారి నరేంద్రకు ఓటమి ఎదురైంది. వైసీపీ నుంచి పోటీ చేసిన మాజీ కేంద్రమంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడు కిలారి వెంకట రోశయ్య అనూహ్య విజయం సాధించారు. ఏడు వేల పైచిలుకు మెజార్టీతో గెలిచిన రోశయ్యకు పొన్నూరులో సెకండ్ ఛాన్స్ ఇవ్వలేదు జగన్.. రోశయ్య ఈ సారి గుంటూరు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా షిఫ్ట్ అయ్యారు. రోశయ్య స్థానంలో మంత్రి అంబటి రాంబాబు సోదరుడు అంబటి మురళీని పొన్నూరుకు ఇంపోర్ట్ చేసింది వైసీపీ ..వరుసగా అయిదో సారి విజయం సాధించిన ధూళిపాళ్ల నరేంద్రకు 2014లో కూడా కేబినెట్ బెర్త్ దక్కలేదు. కమ్మ సామాజికవర్గం ఈక్వేషన్లు ఆయనకు అడ్డం పడుతూ వచ్చాయి .. అయితే ఈసారి ఆ లోటు కూడా తీర్చుకోవాలన్న పట్టుదలతో ఉన్నారాయన.. పొన్నూరు నుంచి ఆరో సారి గెలిచి చంద్రబాబు మంత్రివర్గంలో స్థానం దక్కించుకోవాలని పట్టుదలతో ఉన్నారు. మరి చూడాలి ఈ సారి ధూళిపాళ్ల లక్ ఎలా ఉంటుందో?

# జగన్ వాయిస్ మారుతోందా...



విశాఖపట్టణం, మే 9 వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. వైసీపీ అధినేత.. ప్రస్తుతం ఏపీ సీఎం.. నిజానికి ఆయన క్యాంపెయిన్ స్టైల్‌ని అబ్జర్వ్ చూస్తే.. ఓ దూకుడు కనిపిస్తుంది. విపక్షాలపై విరుచుకుపడుతూ.. ఎవరేమన్నా డోంట్ కేర్ అన్నట్టుగా ఉంటుంది ఆయన మాట. బట్ ఆయన ఇప్పుడు కొత్త రాగం ఎత్తుకున్నారు. ఆయన స్టైల్‌కు భిన్నంగా కొత్త వ్యాఖ్యలు చేస్తున్నారు. ఎందుకిలా అనాల్సి వస్తుంది? దీనికి ఎక్స్‌ప్లనేషన్ కంటే.. మీ చేవులారా మీరే వినండి.. నన్ను పదవిలో ఉండకుండా చేయాలని చూస్తున్నారు. కావాలనే కుట్రలు చేసి పథకాలు ఆపేస్తున్నారు.వీటన్నికంటే హైలేట్ డైలాగ్ ఏంటంటే.. ఎన్నికలు సజావుగా జరుగుతాయని నమ్మకం లేదు. సీఎం జగన్ నోటి నుంచి ఈ మాటను ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేసి ఉండరు. ఎందుకంటే వైనాట్ 175 అంటూ క్లీన్ స్వీప్ చేయాలనుకున్నారు సీఎం జగన్.. అలాంటి ఆయన నోటి నుంచి ఎన్నికల విధానంపై ఎందుకు డౌట్స్ వస్తున్నాయి? ఈ మధ్య కాలంలో ఏమైనా మారిందా? లేదా అంచనాలు ఏమైనా తలకిందులయ్యాయా? లేదంటే కూటమిలో భాగమైన బీజేపీ అంటే కేంద్ర ప్రభుత్వం.. టీడీపీకి ఫేవర్‌గా పనిచేస్తుందని ఫీలవుతున్నారా? అందుకే ఇలాంటి డైలాగ్‌ను వాడారా?వైసీపీ ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ.. జగన్.. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి.. ఫలితాలు ఎలా వచ్చినా జూన్ 4 వరకు ఆయనే సీఎం.. అలాంటి వ్యక్తి నోటి నుంచి ఎన్నికల విధానంపై డౌట్స్ రావడం అస్సలు నార్మల్ కాదు. ఇది సింపతి కోసం జగన్ చేస్తున్న పొలిటికల్ స్టంటా? లేక మరేదైనా కారణమా? అయితే జగన్ ఇలా మాట్లాడటానికి కొన్ని రీజన్స్ ఉన్నాయి. అవేంటో చూద్దాం.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంది. పేరుకు నేతలు పదవుల్లో ఉన్నా.. అధికారం మొత్తం ఎన్నికల కమిషన్‌దే.. అలాంటి ఈసీకి ఎలాంటి నిర్ణయాలైనా తీసుకునేందుకు అధికారం ఉంది. ఇప్పుడా అధికారాన్ని ఫుల్ ఫ్లెడ్జ్‌గా ఉపయోగిస్తుంది ఏపీలో.. లబ్ధిదారులకు సంక్షేమ పథకాల నిధులను విడుదల చేయవద్దంది. దీంతో చేయూత, విద్యాదీవేన, రైతు భరోసా పథకాలకు నిధులు ఆగిపోయాయి.నిజానికి ఎన్నికలకు ముందే సీఎం జగన్ వీటికి సంబంధించి బటన్ నొక్కేశారు. కానీ ఈసీ ఇప్పుడు బ్రేక్ వేసింది. నెక్ట్స్.. ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేసింది. ఎలాంటి ఎన్నికల విధులు అప్పగించకూడదని ఆదేశించింది. అంతకుముందు అనేక మంది ఎస్పీలు, డీఎస్పీలు, కలెక్టర్లను బదిలీ చేసింది ఈసీ.. అంతేందుకు అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డిపై కూడా బదిలీ వేటు పడింది. అధికార పార్టీ ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్లపై వేటు వేసింది. అధికార దుర్వినియోగం కాకుండా ఎక్కడికక్కడ కట్టడి చేస్తోంది. మొత్తానికి వైసీపీకి అనుకూలంగా ఉన్నారనుకున్న అందరిపై వేటు పడింది..ఈ బదిలీలు.. ఈసీ తీసుకుంటున్న నిర్ణయాలను చూస్తే.. జగన్ నోటి నుంచి ఈ వ్యాఖ్యలు ఎందుకు వచ్చాయన్నది అర్థమైంది అనే అనుకుంటున్నా.. అంతేకాదు జగన్ మాట తీరు మారడంతో ఇక్కడ కొన్ని అనుమానాలు కూడా వస్తున్నాయి. వైసీపీకి అనుకూలంగా ఉన్న వారందరిపై వరుసగా వేటు పడుతూ వస్తుంది. దీంతో ఆ పార్టీ నేతలకు భయం పట్టుకుందా? ఏదైనా జరగరానిది జరుగుతుందని భయపడుతున్నారా? అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.అయితే ఈ సిట్యూవేషన్‌ను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు జగన్.. అధికారులపై టీడీపీ నేతలు వరుసగా ఫిర్యాదు చేస్తున్నారు. అందుకే ఈసీ చర్యలు తీసుకుంటుంది. కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ టీడీపీకి ఫుల్ సపోర్ట్ చేస్తుంది. ఆన్ గోయింగ్ పథకాలను ఆపేస్తుంది టీడీపీ పార్టీనే. లబ్ధిదారులకు డబ్బులు అందకుండా టీడీపీ చేస్తోంది. అంటూ ఆరోపణలు చేస్తున్నారు జగన్.. ఎవరి వాదనలు ఎలా ఉన్నా.. ఆరోపణలు ఎన్ని చేసినా.. ఈసీ డెసిషన్ ఫైనల్.. అందులో ఎలాంటి మార్పు లేదు. ఉండదు కూడా.. ఇప్పుడు కోర్టులో పిటిషన్లతో రాజకీయ ప్రయోజనాలు తప్ప.. మరేం ఉండదు. బట్ అటు టీడీపీ, వైసీపీ మధ్య ఈ అంశంపై డైలాగ్ వార్ కంటిన్యూ అవడం పక్కా.. ఇందులో ప్రజలు ఎవరి మాటలను నమ్ముతారు అన్నదే ఇప్పుడు పార్టీల తలరాతలను డిసైడ్ చేస్తుంది.

# ఏపీలో దత్తపుత్రుడి పాలిటిక్స్...

కడప, మే 9ఏపీ రాజకీయాలకు దత్తపుత్రుడు అన్న పదాన్ని పరిచయం చేసింది వైసీపీ అధ్యక్షుడు జగన్.. ఇప్పుడాయన్నే దత్తపుత్రుడంటూ టార్గెట్ చేస్తున్నారు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.. తన అన్న ప్రధాని మోదీ దత్తపుత్రుడని పదేపదే ఎత్తిపొడుస్తున్నారు. కడప ఎంపీగా పోటీ చేస్తున్న షర్మిల అటు ఎంపీ అవినాష్ రెడ్డితో పాటు, జగన్, ప్రధాని మోడీలపై తనదైన స్టైల్లో ధ్వజమెత్తుతున్నారు. పోలింగ్ గడువు దగ్గరపడుతున్న టైంలో ఆమె ప్రసంగాల్లో వాడి వేడి పెరిగిపోతుంది. ఓటమి భయం పట్టుకుని అవినాష్‌రెడ్డి దేశం వదిలి పారిపోయే పనిలో పడ్డారని ఆమె చేసిన ఆరోపణ కలకలం రేపుతోంది.మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యని ఫోకస్ చేస్తూ వైసీపీని ఒక రేంజ్లో టార్గెట్ చేస్తున్నారు పీసీసీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల వివేకా హత్యకేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డిపై పోటీ చేస్తున్న ఆమె.. అవినాష్‌తో పాటు జగన్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ క్రమంలో ఓటమి భయంతో వైసీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి దేశం దాటేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. దాని కోసం పాస్‌పోర్టులు కూడా సిద్ధం చేసుకున్నారన్నారు. ఓడితే అరెస్టు తప్పదనే భయంతో అవినాష్‌రెడ్డి ఉన్నారని.. ఎంపీగా ఆయన గెలిస్తే నేరం గెలిచినట్లేనన్నారు. కడపలో వైసీపీ సింగిల్ ప్లేయర్ అంటూ ఇటీవల సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతి చేసిన వ్యాఖ్యలపై షర్మిల మండిపడ్డారు.వాళ్లే అధికారంలో ఉండాలి.. వాళ్లకు వ్యతిరేకంగా ఉన్నవాళ్లందరినీ నరికేయాలి.. వాళ్లే సింగిల్ ప్లేయర్‌గా ఉండాలి.. భారతి స్ట్రాటజీ ఇదేనా? గొడ్డలితో మిగతా వాళ్లనూ నరికేయండి.. అప్పుడు మీరే సింగిల్ ప్లేయర్ అని షర్మిల ఫైర్ అయ్యారు. ప్రజలకు ఎంపీ అందుబాటులో ఉండాలంటే తనకు ఓటెయ్యాలని.. మీ ఎంపీని జైలులో కలవాలంటే అవినాష్‌రెడ్డికి ఓటెయ్యండని వ్యాఖ్యానించారు.నవ సందేహాల పేరుతో జగన్‌కు వరుసగా బహిరంగలేఖలు రాస్తున్న షర్మిల .. తాజాగా ప్రధాని నరేంద్ర మోడీకి పది ప్రశ్నలు సంధించారు. మన్ కీ బాత్ కార్యక్రమం రెగ్యులర్‌గా నిర్వహించే మోడీకి రేడియో గిఫ్ట్‌గా పంపారు. ఏపీ ప్రజల మన్ కీ బాత్ ఆయన వినాలని విభజన హామీలు నెరవేర్చని ఆయనకు రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదని విమర్శించారు. ఏపీ ప్రజలకు ప్రధాని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు రాష్ట్రాన్ని మోసం చేసి ఎన్నికల కోసం మళ్లీ కపట ప్రేమ చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు.జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ని టార్గెట్ చేస్తూ దత్తపుత్రుడు డైలాగ్‌ని తెగ పాపులర్ చేశారు ముఖ్యమంత్రి జగన్ .. చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ అని పదేపదే విమర్శిస్తుంటారాయన. ఇప్పుడు తన అన్న జగన్‌ని దత్తపుత్రుడ్ని చేశారు షర్మిల.. ప్రధాని మోడీ దత్తపుత్రుడిగా ఉన్న జగన్.. ఏపీలో ఇష్టానుసారంగా పాలన చేస్తుంటే.. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏం చేస్తున్నాయని షర్మిల ప్రశ్నించారు. లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సీబీఐ, ఈడీ జగన్ విషయంలో ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మద్యం అంటూ జగన్ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటూ.. నిలువునా దోచేస్తున్నారని ఘాటైన విమర్శలు గుప్పించారు.అవినాష్ దేశం విడిచి పారిపోవాలని చూస్తున్నారని .. జగన్‌ని దత్తపుత్రుడంటూ షర్మిల చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. ఏపీలో ఓట్లు అడిగే ముందు.. విభజన హామీలను నెరవేరుస్తామంటూ అఫడవిట్ రాసి.. దానిపై సంతకం చేశాకే ప్రచారం చేసుకోవాలని ప్రధాని మోడీకి ఆమె సూచించడం హాట్ టాపిక్‌గా మారింది.

## ఓటర్లను ప్రలోభ పెట్టే పనిలో బిజీ బిజీగా వైసిపి..

కావలి,నెల్లూరు జిల్లా కావలి అసెంబ్లీ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు యదేచ్చగా ముందుకు సాగుతున్నారు. గత కొద్ది రోజుల క్రితం సచివాలయాన్నె మద్యం స్టాక్ పాయింట్ గా పెట్టిన వైసీపీ నేడు క్రికెట్ కిట్లను సరఫరా చేస్తుంది. బోగోలు మండలం ఏనుగుల బావి గిరిజన కాలనీ మరియు పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాల్లో క్రికెట్ కిట్లను రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున ఎన్నికల నియమ నిబంధనలను తుంగలో తొక్కుతున్న అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. నాడు సచివాలయంలో మద్యం నేడు యదేచ్చగా క్రికెట్ కిట్ల పంపిణీ చూస్తుంటే ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న చెక్ పోస్టులు స్పెషల్ స్క్వాడ్లు నిద్రమత్తులో జోగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# వదినమ్మే డైరక్ట్ టార్గెట్...

కడప, మే 9, ఏపీలో ఈసారి ఎన్నికలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గత ఎన్నికల కంటే భిన్నంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా వైఎస్ కుటుంబంలో చీలిక వచ్చి.. సోదరుడు ఒకవైపు.. చెల్లెలు మరోవైపు నిలుస్తూ పొలిటికల్ హీట్ పెంచుతున్నారు. కడప వేదికగాకుటుంబ సభ్యుల మధ్య జరుగుతున్న రాజకీయం పతాక స్థాయికి చేరుకుంది. సోదరుడుతో విభేదించిన షర్మిలకు కాంగ్రెస్ పగ్గాలు దక్కాయి. కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపడానికి షర్మిల గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో కడప రాజకీయాలు దడ పుట్టిస్తున్నాయి.కడప నుంచే తేల్చుకోవాలని షర్మిల గట్టిగానే డిసైడ్ అయ్యారు. కడప పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. అటు పులివెందులలో సైతం సోదరుడికి చికాకు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు ప్రచారమే అన్నది కనిపించని పులివెందులలో.. తన గెలుపు బాధ్యతను అర్ధాంగి భారతికి అప్పగించారు జగన్. కడపలో వైసిపి దూకుడుకు చెక్ చెప్పాలని షర్మిల భావిస్తున్నారు. పులివెందులలో సైతం అన్నకు గట్టిగానే బదులిస్తున్నారు. దీంతో భారతి పులివెందులలో క్షణం తీరిక లేకుండా గడపాల్సి వస్తుంది. ఒకవైపు భారతి, మరోవైపు షర్మిల పోటీపడిప్రచారం చేస్తున్నారు. ఒకరి వ్యాఖ్యలపై ఒకరు గట్టిగానే రిప్లై ఇస్తున్నారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వైయస్ భారతి ఏపీలో వైసీపీ నే సింగిల్ ప్లేయర్ అంటూ చెప్పుకొచ్చారు. దీనికి కౌంటర్ ఇచ్చారు షర్మిల. గొడ్డలితో వివేకానంద రెడ్డిని నరికేసినట్టు.. మిగతా వాళ్ళను కూడా నరికేయండి.. అప్పుడు మీరే సింగిల్ ప్లేయర్ అంటూ షర్మిల విరుచుకుపడ్డారు. అదే సమయంలో కడప వైసీపీ అభ్యర్థి అవినాష్ రెడ్డిపై సైతం తీవ్ర వ్యాఖ్యలు చేశారు షర్మిల. ఓటమితో అవినాష్ రెడ్డి ఊరు దాటేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. దీనికోసం పాస్పోర్ట్ కూడా సిద్ధం చేసుకున్నారని చెప్పుకొచ్చారు. మొత్తానికైతే ఒక వ్యూహం ప్రకారం వైయస్ భారతి తో పాటు అవినాష్ రెడ్డి పై విమర్శలతో దూసుకెళ్తున్నారు షర్మిల

# ఒక వైపు కొమ్ము కాస్తున్న అధికారులు

నెల్లూరు,నెల్లూరులో వైసీపీ ఎంపీ అభ్యర్థి.. రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి మీడియాతో మాట్లాడారు. -- నగరంలోని 39, 46,49 డివిజన్ లలో బీ ఎల్ ఓ లు అక్రమాలు...శివ కుమార్ ను మాత్రమే సస్పెండ్ చేశారు . కూటమి.. కేంద్రం కలిసి రాష్ట్రం లో అధికారులను మార్చుతున్నారు. రాష్ట్రం లో ఏ అధికారులు ఎవరికి కొమ్ము కాస్తున్నారో సమాచారం ఉంది. రానున్న ప్రభుత్వం తప్పకుండ చర్యలు తీసుకుంటుంది . నెల్లూరు లో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రూప్ కుమార్ యాదవ్ లు రౌడీయిజం చేస్తున్నారు.. కొందరు పోలీస్ లు కొమ్ము కాస్తున్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రౌడీయిజం తమ ఇంటి వరకు ఉంచుకుంటే మంచిది. నెల్లూరు లో బీ ఎల్ ఓ ల నిబంధనల అతిక్రమణ పై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాం. అయినప్పటికీ ఆయన రిటర్నింగ్ అధికారి సమ్మతమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. టటమికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటే బిజేపికి ఎక్కడ కోపం వస్తుందో.. అని అధికారులు ఒకవైపే కొమ్ము కాస్తున్నారు. అధికారం శాశ్వతం కాదు.... ఎవరైనా నిష్పక్షపాతంగా పని చెయ్యాలి. రాబోయే ప్రభుత్వం తప్పక వారిపై చర్యలు తీసుకుంటుంది. కింది స్థాయి అధికారుల నుంచి పై స్థాయి అధికారుల వరకూ... మేం ఆధారాలతో సహా తీసుకుంటున్నాము. ఈ రోజు మేం చెబితే పట్టించుకోకపోవచ్చు....కానీ అధికారం లోకి వచ్చాక తప్పక యాక్షన్ వుంటుందని అన్నారు.

# బొత్సకు కౌంటర్ ఇచ్చిన పురందేశ్వరి

విజయవాడ మంత్రి బొత్స సత్యనారాయణ కామెంట్స్ కు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి ఘాటు కౌంటర్ ఇచ్చారు. బొత్స సత్యనారాయణ ప్రధానమంత్రి నరేంద్రమోదీపై చేసిన వ్యాఖ్యల పై మండి పడ్డారు. పచ్చకామెర్ల వారికి లోకం అంతా పచ్చగానే కనిపిస్తుందన్నట్లు ఘాటు వ్యాఖ్య చేసరు. అవినీతి చేసే వారికి అంతా అవినీతిమయంగానే కనిపిస్తుంది. బొత్స చేసిన వోక్స్ వాగన్ స్కాం గురించి ప్రజలు ఇంకా మర్చిపోలేదు. విశాఖ రైల్వే జోన్ కు రాష్ట్రం ఇచ్చిన భూమి అనువుగా లేదు. వంద కోట్ల పైగా కేంద్రం రైల్వేజోన్ కు ఇస్తుంటే ఎందుకు అందిపుచ్చుకోలేకపోయారు. పసలేని ఆరోపణలు చేయడం ఎంతవరకూ సమంజసమో ఆలోచించుకోవాలని అన్నారు.

# దౌల్తాబాద్ లో నీలంమధు ప్రచారం

మక్తల్‌తాను ఎంపిగా గెలిచిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తానని, నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు కాంగ్రెస్ మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు. సిద్దిపేట జిల్లా రాయపోల్, దౌల్తాబాద్ మండలాల్లో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరితో కలిసి రోడ్ షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడారు. రైతుల కన్నీళ్ళకు కారకుడైన వ్యక్తి కావాలో.. ప్రజల కోసమే సేవ చేస్తున్న వ్యక్తి కావాలో? ఒక్కసారి ఆలోచన చేయాలని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజు అన్నారు. గరీబోళ్ల సంక్షేమం కోసం కాంగ్రెస్ నిలబడుతుందన్నారు. బిజెపి మాత్రం ఆదాని అంబానీల కోసం పనిచేస్తోందన్నారు. మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే ధరలు మరింతగా పెరిగిపోతాయని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపించండి.. మెదక్ ప్రాంత అభివృద్ధికి పాటుపడతానని ఎంపీ అభ్యర్థి నీలం మధు పేర్కొన్నారు.

# జనసేనకు న్యాయవాదుల మద్దతు

పిఠాపురం,ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చెయ్యాలని గత వంద రోజులుగా న్యాయవాదులు ప్రశ్నిస్తున్న ఏ రాజకీయ పక్షాలు స్పందించలేదని, టిడిపి జనసేన బిజెపి కూటమి ముందుకు వచ్చి తామ అధికారం చేపట్టిన వెంటనే ఆ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని చెప్పడం జరిగిందని అందుకు కూటమి పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థి పవన్ కళ్యాణ్ కు మద్దతుగా ఓటు వేయాలని ర్యాలీ నిర్వహిస్తున్నామని న్యాయవాది నగేష్ తెలిపారు. కాకినాడ జిల్లా పిఠాపురం కోర్టు నుండి న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. పవన్ కళ్యాణ్ గెలిపించాలని, గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాద నగేష్ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి నీతి ఆయోగ్, సెంట్రల్ గవర్నమెంట్ చట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం తెమ్మని చెప్పిందని వైసీపీ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని అన్నారు. ఆ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కవర్ పేజీని వాడుకుని జగన్ లోపల పేజీలన్నీ తమకు నచ్చిన విధంగా రాసుకుని ప్రజలకు అన్యాయం చేస్తోందని ఈ సందర్భంగా నగేష్ అన్నారు. వివిధ నియోజకవర్గాల న్యాయవాదులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## యాదవుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఆడారి సోదరి పిల్ల రమా కుమారి





విశాఖపట్నం మే 8 :యాదవుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్డర్ ఆనంద్ కుమార్ సోదరి పిల్ల రమా కుమారి చెప్పారు. జీవీఎంసీ 59 వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ సురేష్ ఆధ్వర్యంలో కొత్త నక్క వాన పాలెం వైసిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన యాదవుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చెందిందంటే యాదవులే ముఖ్య కారణమని, రైతుల కోసం, యాదవుల కోసం, ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే గణబాబు నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేశారో, చెప్పాలని ప్రశ్నించారు. అదే ఆనంద్ కుమార్ అయితే గత 19 నెలలుగా నియోజకవర్గ అభివృద్ధితో పాటు నిరుపేదలైన వృద్ధులకి ప్రభుత్వం చేయలేని పనులు తన సొంత నిధులతో చేశారని, నిరుపేద విద్యార్థులకు, అవసరమైన వారికి వైద్యం సొంత నిధులు ఖర్చుపెట్టి వారికి అండగా నిలబడ్డారని ఆమె అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ని విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి నీ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉరుకూటి బంగారు రాజు, ఉరుకూటి శారద, పైడిరాజు, ఎంకినాయుడు నాయుడు,శ్రీను, రమణ. వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణబాబు పుట్టినరోజు వేడుకలు





విశాఖపట్నం ( శ్రీ ప్రస్థానం ) : విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం కూటమి టిడిపి అభ్యర్థి గణబాబు పుట్టినరోజు వేడుకలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య పశ్చిమ నియోజకవర్గం గోపాలపట్నం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు ఈ పుట్టినరోజు వేడుకలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కేగున తినిపించాలి అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కూడా గణబాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

## గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారిణికి అభినందించిన ఆడారి

విశాఖపట్నం మే 9 : జాతీయ ఎల్బో బాక్సింగ్ లో పశ్చిమ నియోజకవర్గం 60వ వార్డుకు చెందిన రేష్మ యాదవ్ గోల్డ్ మెడల్ సాధించింది. గోవాలో జరిగిన



ఈ పోటీల్లో విజేతగా నిలిచిన రేష్మను పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో క్రీడాకారులకు ఇతోధిక సేవలు అందించినట్టు పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీలో ఉన్న తనకు విజయాన్ని చేకూర్చాలని కోరారు. జై భీమ్ బాక్సింగ్ క్లబ్ శిక్షణ పొందిన క్రీడాకారాణి గతంలో కూడా రాష్ట్ర జాతియ స్థాయిలో అవార్డులు సంపాదించారు. ఎల్బో బాక్సింగ్ కోచ్ జి రామారావు శిక్షణలో తర్ఫీదు పొంది, ఎల్బో బాక్సింగ్ లో మంచి క్రీడాకారిణిగా పేరు సంపాదించారు.

# వైద్యరంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పాటుపడతా

పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ









విశాఖపట్నం మే 9మానవ సేవయే మాధవ సేవ అనుకుంటూ సేవ చేస్తున్న వైద్యాలయాలే ఆధునిక దేవాలయాలని విశాఖ పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి బొత్స ఝాన్సీ అన్నారు విద్యా, వైద్య రంగంలో జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందాయని అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని పని చేస్తున్నాయని అని అన్నారు. విశాఖ నగరంలోని ప్రైవేట్ హోటల్లో గురువారం నాడు వైద్యరంగంలోని మేధావులు, ప్రముఖులు, నిష్ణాతులతో జరిగిన సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రజలకు వచ్చే ఆదాయంలో యాభై శాతానికి పైగా ఆరోగ్యకరమైన అవసరాలకి ఖర్చు చేస్తున్నారన్న అంశాన్ని పరిగణన లోకి తీసుకుని గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని దానిని జగన్మోహన్ రెడ్డి గారు మరింత విస్తరించాలని ఆమె అన్నారు. కోవిడ్ సమయంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఎంతోమంది ప్రాణం పోసిన వైద్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా క్షేత్రస్థాయి నుంచి అందరికీ విస్తృతమైన వైద్య సదుపాయాలు అందలా చూసిన దార్శనకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, అంతేకాకుండా గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వపరంగా భర్తీ చేసిన ఉద్యోగాల్లో అత్యధిక శాతం వైద్య ఆరోగ్య రంగానికి సంబంధించినవే ఉన్నాయంటే ఈ రంగానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యత ఏమిటో స్పష్టమవుతోందని స్పష్టం అవుతుందని ఆమె వివరించారు. సందర్భంగా వైద్య రంగం, డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆమెకు విజ్ఞాపన పత్రం ఇచ్చారు. వాటిపై స్పందిస్తూ ఆసుపత్రులకు గుర్తింపు, డాక్టర్లపై పెరుగుతున్న వత్తిడి తదితర అంశాలపై తప్పకుండా దృష్టి సారిస్తానని, వైద్య రంగాన్ని పరిరక్షించేందుకు చేతనైనంత సహాయం చేస్తానని ఆమె భరోసా ఇచ్చారు. విశాఖ,ఉత్తరాంధ్ర పురోభివృద్ధికి పాటుపడుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని, ఆయన ప్రతినిధులుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఓటు రూపంలో ఆశీర్వదించాలని, ఇక్కడి ఆడపడుచుగా పార్లమెంటులో మరోసారి గళం విప్పేందుకు అవకాశం కల్పించాలనిఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య రంగంలో ప్రముఖులైన డాక్టర్ జయచంద్ర నాయుడు, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ పాపారావు, డాక్టర్ శిరీష, డాక్టర్ శశి ప్రభ, డాక్టర్ సుధాకర్ తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు. -శ్రీ ప్రస్థానం ప్రతినిధి

# వైసిపి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్తారు... అఖిలప్రియ.

ప్రచారంలో మాట్లాడుతున్న భూమా, ఇరిగెల.





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మన రాష్ట్రంలో ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ, ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన నాయకుడు ఇరిగెల రాంపుల్లారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని పందిర్లపల్లె అప్పనపల్లె , గోనంపల్లె గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. అలాగే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ మన రాష్ట్రంలో కూటమి పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల గురించి ప్రజలకు వివరించారు. కూటమి అభ్యర్థిగా తాను పోటీ చేశానని తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రైతులను, ప్రజలను ధగా చేసిందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వైసిపి నాయకులు చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. 5 సంవత్సరాల వైసిపి పాలనలో ప్రజలు విసిగిపోయారని దీంతో ఎన్నికలలో ప్రజలే వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగెల విశ్వనాథరెడ్డి, యర్రం ప్రతాపరెడ్డి రెడ్డి , జంగా వెంకటేశ్వర రెడ్డి తో పాటు పలువురు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దు.

ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించండి....

సిఐ చంద్రబాబు.సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ అధికారులు.

నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-ఓటర్లను ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎటువంటి ప్రలోభాలకు గురి చేయవద్దని సిఐ చంద్రబాబు, ఎస్ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రుద్రవరం పోలీస్ స్టేషన్ ఆవరణలో



ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింట ప్రచారం నిర్వహించే ఆయా పార్టీలకు చెందిన నాయకులు, అధికారుల ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. ఇతరులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడవద్దని, భయంభ్రాంతులకు గురిచేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఓటర్లకు బహుమతులు , మద్యం, డబ్బు ఇచ్చి ప్రలోభాలకు గురి చేయవద్దన్నారు. ఎన్నికలకు 48 గంటల ముందు ఎటువంటి ప్రచారాలు చేయకూడదన్నారు. ఎన్నికల సమయంలో 144 సెక్షన్ తో పాటు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. నలుగురుకు మించి గుంపులు ఉండకూడదన్నారు. ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమిస్తే అటువంటి వారిపై చర్యలు ఉంటాయన్నారు. కావున ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పన్న అన్నదాన పథకానికి నాలుగు లక్షల విరాళం

చందనోత్సవం సందర్భంగా అక్షయ ఆసుపత్రి విరాళం

దాతల సహకారం ప్రశంసనీయం: కమిషనర్ సత్యనారాయణ



సింహచలం, మే9: సింహచలం శ్రీ వరాహాలక్ష్మీ నృసింహ స్వామి చందనోత్సవం సందర్భంగా నగరంలోని రైల్వే న్యూకాలనీకి చెందిన అక్షయ ఆసుపత్రి నాలుగు లక్షలు విరాళం అందజేశారు. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణకు చెక్కు రూపంలో దాతలు అందజేశారు. ఈ మొత్తాన్ని దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి వినియోగించాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధిలో దాతల సహకారం అత్యంత ప్రశంసనీయమన్నారు. ఎంతో మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయాలకు విరాళాలు అందజేస్తున్నారన్నారు.సింహచలం దేవస్థానంలో పలు దేవాలయల్లో భక్తుల సంఖ్యకు తగ్గట్లుగా నిత్య అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అదనపు కమిషనర్ కె.రామచంద్రమోహన్, ఆలయ ఈవో సింగాల శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొనగా, ఆలయ ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఉన్నారు.

## ఆనంద్ కి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

పిల్లా రమా కుమారి





విశాఖపట్నం మే 9 :నిరుపేదలకు అండగా ఉండి సంక్షేమ పథకాల అమలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావడానికి ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని యలమంచిలి మున్సిపల్ చైర్మన్, విశాఖ డెయిరీ డైరెక్టర్ పిల్లా రమకుమారి అన్నారు. జీవీఎంసీ 58వ వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య ఆధ్వర్యంలో రాజా కమలాదేవి కాలనీ గల్లా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సగర, ఉప్పర సంక్షేమ సేవా సంఘం ఆత్మీయ సమావేశంలో రమ కుమారి పాల్గొని మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి సగర, ఉప్పర సామాజిక వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని. ఆమె వివరించారు. ఆనంద్ కుమార్ విశాఖ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కోసం 19 నెలల గా కష్టపడి పని చేస్తున్నారని, అది అందరికీ తెలుసన్నారు. పేదవారికి పెన్షన్లు. నిరుపేద విద్యార్థులకు విద్య కోసం ఆర్థిక సాయం, పేదవారికోసం ఉచిత వైద్యం అందించినట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కి విశాఖ వైసిపి ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని రమా కుమారి ఓటర్లను అభ్యర్థించారు. ఆనంద్ ను,ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపించినట్లయితే ఐదేళ్లపాటు మీకోసం సేవలు అందిస్తాడని తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో 58 వార్డు ఇన్చార్జ్ గులిగిందల కృష్ణ, అంగ వర్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఉప్పర సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలు అమలు కాలేదు..కానీ మోదీ చెప్పింది చేస్తారు

హైదరాబాద్,మే9: 2024 ఎన్నికలు రాహుల్ గాంధీకి, ప్రధాని మోదీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రి యాదాద్రి భువనగిరిలోని బహిరంగ సభలో ప్రసంగించిన క్రమంలో ఈ మేరకు పేర్కొన్నారు. అంతేకాదు ఇవి కుటుంబ అభివృద్ధి, దేశ అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు. తెలంగాణలో బీజేపీ 2019 ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలిచింది. కానీ ఈసారి 10 సీట్లు గెలవబోతున్నామని తెలిపారు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లు గెలిచామని, మిగిలిన దశల్లో మొత్తం 400 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ముస్లింలకు 4% రిజర్వేషన్ ఇవ్వడంతో షెడ్యూల్ కులాలు, తెగల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అమిత్ షా చెప్పారు. ఈ నేపథ్యంలో బీజేపీకి రాష్ట్రంలో పది సీట్లు ఇస్తే ముస్లింల రిజర్వేషన్ తొలగించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇస్తామని అన్నారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757